అన్నింటిలో సంపన్నంగా మరియు ఇతరులను కూడా సంపన్నతలో ఉంచేవారు. రాజ్యశక్తి అంటే విశేష సర్వప్రాప్తులు ఉంటాయి - సుఖం, శాంతి, ఆనందం, ప్రేమ, సర్వగుణాలు యొక్క ఖజానాలతో నిండుగా ఉంటారు. ప్రజలను తయారు చేసుకునే వారే కానీ స్వయం ప్రజలుగా అయ్యేవారు కాదు కదా! అయితే స్వయాన్ని రాజ్యశక్తి ధర్మశక్తి యొక్క అధికారి ఆత్మగా తయారుచేస్కోండి. రాజ్యవంశం యొక్క గుర్తులు ఏమిటో అర్థమైందా?

ఈవిధంగా రాజ్యశక్తి మరియు ధర్మశక్తి యొక్క అధికారి ఆత్మలకు, సదా సంపన్నంగా అయ్యి ఇతరులను సంపన్నంగా చేసేవారికి, పరివర్తనాశక్తి ద్వారా స్వ పరివర్తన మరియు విశ్వ పరివర్తన చేసే శ్రేష్ఠ ఆత్మలకు, కల్పం అంతా మహిమ మరియు పూజకి యోగ్యంగా అయ్యే పవిత్ర ఆత్మలకు, సదా తమ పవిత్రతా గుణం ద్వారా సర్వులను గుణవంతులుగా చేసే గుణమూర్తి ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## బ్రాహ్మణజీవితం యొక్కవిశేషత - పవిత్రత ..........24-3-82

పరమపవిత్రుడైన శివబాబా మాట్లాడుతున్నారు:-

ఈరోజు బాప్‌దాదా తన యొక్క పావన పిల్లలను చూస్తున్నారు. ప్రతి ఒక్క బ్రాహ్మణాత్మ ఎంత వరకు పావనంగా అయ్యింది - అందరి యొక్క ఈ లెక్కల ఖాతా చూస్తున్నారు. బ్రాహ్మణుల యొక్క విశేషతయే - పవిత్రత. బ్రాహ్మణాత్మ అంటే పావన ఆత్మ. పవిత్రతను ఎంత వరకు ధారణ చేశారు అనే దాని యొక్క పరిశీలించే యంత్రం ఏమిటి? పవిత్ర భవ - ఈ మంత్రాన్ని అందరికీ స్మృతి ఇప్పిస్తున్నారు కానీ శ్రీమతం అనుసరించి ఈ మంత్రాన్ని ఎంత వరకు కార్యంలోకి తీసుకువచ్చారు? జీవితం అంటే సదాకాలికంగా ఉంటుంది. జీవితంలో సదా ఉంటున్నారు కదా! కనుక జీవితంలోకి తీసుకురావటం అంటే సదా పవిత్రతను ధారణ చేయటం. దీనిని పరిశీలించే యంత్రం ఏమిటో తెలుసా? అందరికీ తెలుసు మరియు చెప్తున్నారు కూడా పవిత్రత సుఖ, శాంతులకు జనని అని. అంటే ఎక్కడ పవిత్రత ఉంటుందో అక్కడ సుఖం, శాంతి యొక్క అనుభూతి తప్పకుండా అవుతుంది. దీని ఆధారంగా స్వయాన్ని పరిశీలన చేసుకోండి - మనసా సంకల్ప సహితంగా పవిత్రత ఉందా? దానికి గుర్తు- మనస్సులో సదా సుఖ స్వరూపం మరియు శాంతి స్వరూపం అనుభూతి అవుతుంది. ఒకవేళ ఎప్పుడైనా మనస్సులో వ్యర్థసంకల్పం వస్తే శాంతికి బదులు అలజడి వస్తుంది. ఎందుకు మరియు ఏమిటి అనే ప్రశ్నల కారణంగా సుఖ స్వరూపం యొక్క అనుభూతి అవ్వదు. మరియు సదా అర్థం చేసుకునే ఆశ పెరిగిపోతుంది - ఇలా జరగాలి, ఇది జరగకూడదు, ఇది ఎలా అవుతుంది, ఇది ఇలా ...... ఈ విషయాలను పరిష్కరించటంలోనే నిమగ్నం అయ్యి ఉంటారు. ఎక్కడ శాంతి ఉండదో అక్కడ సుఖం కూడా ఉండదు. అందువలన పరిశీలించుకోండి - ఏ సమయంలోనైనా ఏ రకమైన అలజడి అయినా సుఖం మరియు శాంతి యొక్క ప్రాప్తిలో విఘ్నరూపంగా అవ్వటం లేదు కదా! ఒకవేళ ఎందుకు, ఏమిటి అనే ప్రశ్నలు వచ్చినా సంకల్పశక్తిలో ఏకాగ్రత ఉండదు. ఎక్కడ ఏకాగ్రత ఉండదో అక్కడ సుఖ, శాంతి యొక్క అనుభూతి ఉండదు. వర్తమాన సమయం అనుసరించి ఫరిస్తాస్థితి యొక్క సంపన్నస్థితికి లేదా బాబా సమాన స్థితికి సమీపంగా చేరుకుంటున్నారు దాని ప్రకారంగా పవిత్రత


Created by Universal Document Converter

యొక్క పరిభాషను కూడా చాలా గుహ్యంగా అర్థం చేసుకోండి. కేవలం బ్రహ్మచారిగా అవ్వటం భవిష్య పవిత్రత కాదు కానీ బ్రహ్మచారితో పాటు బ్రహ్మ ఆచారిగా కూడా అవ్వాలి. శివాచారిగా కూడా అవ్వాలి. అంటే బ్రహ్మ యొక్క ఆచరణలో నడిచేవారిగా ఉండాలి. శివబాబా చెప్పిన మాటలపై నడిచేవారిగా ఉండాలి. ఫుట్ స్టెప్ అంటే బ్రహ్మాబాబా యొక్క ప్రతి కర్మరూపి అడుగుపై అడుగు వేసేవారు. వీరినే బ్రహ్మాచారి అంటారు. కనుక ఈవిధంగా సూక్ష్మ పరిశీలన చేసుకోండి - సదా పవిత్రత యొక్క ప్రాప్తి, సుఖం, శాంతి యొక్క అనుభూతి అవుతుందా? సదా సుఖం యొక్క శయ్యపై విశ్రాంతిగా అంటే శాంతి స్వరూపంలో విరాజమానమై ఉంటున్నారా? ఇది బ్రహ్మాచారి యొక్క చిత్రం.

సదా సుఖం యొక్క శయ్యపై నిద్రించే ఆత్మకి ఈ వికారాలు కూడా ఛత్రఛాయగా అవుతాయి. శత్రువులు బదులు సేవాధారులుగా అయిపోతాయి. మీ చిత్రం చూసారు కదా - శేషశయ్య కాదు, సుఖశయ్య. సదా సుఖం మరియు శాంతికి గుర్తు - సదా హర్షితంగా ఉండటం. పరిష్కార స్వరూపంగా ఉన్న ఆత్మ సదా హర్షిత స్వరూపంగా ఉంటుంది, అలజడిలో ఉన్న ఆత్మ ఎప్పుడు హర్షితంగా కనిపించదు. వీరి ముఖం సదా అన్నీ పోగొట్టుకున్నట్లు కనిపిస్తుంది కానీ వారి ముఖం అన్నీ పొందినట్లుగా కనిపిస్తుంది. ఎప్పుడైనా ఏదైనా వస్తువు పోగొట్టుకున్నప్పుడు ఎందుకు, ఏమిటి, ఎలా అనే ప్రశ్నలతో అలజడిగా ఉంటారు. అదేవిధంగా **ఆత్మికస్థితిలో కూడా ఎవరైతే పవిత్రతను పోగొట్టుకున్నారో వారి లోపల ఎందుకు, ఏమిటి, ఎలా అనే అలజడి ఉంటుంది.** అయితే ఎలా పరిశీలన చేసుకోవాలో అర్థమైందా? సుఖం - శాంతి యొక్క ప్రాప్తి స్వరూపం ఆధారంగా మనస్సు యొక్క పవిత్రతను పరిశీలించుకోండి.

రెండవ విషయం - ఒకవేళ మీ యొక్క మనస్సు ద్వారా ఇతర ఆత్మలకు సుఖం, శాంతి యొక్క అనుభూతి అవ్వటం లేదు అంటే **పవిత్ర సంకల్పం యొక్క ప్రభావం ఇతరాత్మల వరకు చేరటం లేదు అంటే దానికి కూడా కారణం ఏమిటో పరిశీలన చేసుకోండి. ఏ ఆత్మ యొక్క బలహీనత అయినా అంటే కొద్దిగా అయినా అశుద్ధాన్ని మీ సంకల్పంలో ధారణ అయ్యింది అంటే ఆ అశుద్ధత, ఇతర ఆత్మలకు కూడా సుఖ, శాంతి యొక్క అనుభూతిని చేయనివ్వదు. ఆ ఆత్మ పట్ల వ్యర్థం లేదా అశుద్ధ భావం ఉంది అంటే మీ మనసా పవిత్రత యొక్క శాతంలో లోపం.** దీని కారణంగా ఇతరుల వరకు ఆ పవిత్రత యొక్క ప్రభావం పడటంలేదు. స్వయం వరకు ఉంటుంది కానీ ఇతరుల వరకు చేరటంలేదు. లైట్ ఉంది కానీ చర్చ్‌లైట్ లేదు. కనుక పవిత్రతలోని సంపూర్ణత యొక్క పరిభాష - సదా స్వయంలో కూడా సుఖ, శాంతి స్వరూపంగా ఉంటారు మరియు ఇతరులకు కూడా సుఖ, శాంతి ప్రాప్తి యొక్క అనుభూతి చేయించగలరు. ఈవిధమైన పవిత్ర ఆత్మ తన యొక్క ప్రాప్తి ఆధారంగా ఇతరులకు కూడా సుఖ, శాంతి, శీతలత యొక్క కిరణాలు వ్యాపించేవిధంగా ఉంటుంది. కనుక సంపూర్ణ పవిత్రత అంటే ఏమిటో అర్థమైందా?

పవిత్రతా శక్తి ఎంత గొప్పది అంటే మీ యొక్క పవిత్ర మనస్సు అంటే శుద్ధవృత్తి ద్వారా ప్రకృతిని కూడా పరివర్తన చేస్తున్నారు. మనసా పవిత్రతకి ప్రత్యక్షప్రమాణం (రుజువు) - ప్రకృతి యొక్క పరివర్తన స్వపరివర్తన ద్వారా ప్రకృతి కూడా పరివర్తన అవుతుంది. ప్రకృతి కంటే ముందు వ్యక్తులు పరివర్తన అవుతారు. ప్రకృతి కూడా పరివర్తన అవుతుంది అంటే మనసా శక్తి యొక్క ప్రభావం అంతగా ఉంటుంది. ఈరోజు మనసా పవిత్రత గురించి స్పష్టం చేసాను మరలా వాచా


Created by Universal Document Converter

పవిత్రత మరియు కర్మణ అంటే సంబంధ, సంప్రదింపుల్లో పవిత్రత అంటే ఏమిటి అనేది తర్వాత చెప్తాను. ఒకవేళ పవిత్రత యొక్క శాతంలో 16 కళల నుండి 14 కళలు వారిగా అయితే ఏవిధంగా అవ్వవలసి ఉంటుంది? ఎప్పుడైతే 16 కళల యొక్క పవిత్రత అంటే సంపూర్ణ పవిత్రత లేదో అప్పుడు సంపూర్ణ సుఖ, శాంతి యొక్క సాధనాలు ఎలా ప్రాప్తిస్తాయి? యుగం మారటం ద్వారా మహిమయే మారిపోతుంది. సత్యయుగంలోని వారిని సత్వప్రధానులు అంటారు, త్రేతాయుగంలోని వారిని సతోప్రధానులు అని అంటారు. సూర్యవంశీయులు అంటే సంపూర్ణస్థితి, 16 కళలు అంటే పూర్తిస్థితి, ప్రతి ధారణలో సంపన్నత అంటే పూర్తిస్థితిని పొందటమే సూర్యవంశీయులకు గుర్తు. అయితే దీనిలో కూడా పూర్తిగా అవ్వవలసి ఉంటుంది. **అప్పుడప్పుడు సుఖం యొక్క శయ్యపై, అప్పుడప్పుడు అలజడి యొక్క శయ్యపై ఉంటే దీనిని సంపన్నస్థితి అనరు కదా!** అప్పుడప్పుడు బిందువు యొక్క తిలకం పెట్టుకుంటున్నారు మరియు అప్పుడప్పుడు ఎందుకు, ఏమిటి అనే తిలకం పెట్టుకుంటున్నారు. తిలకం యొక్క అర్థమే స్మృతి. సదా మూడు బిందువుల తిలకం పెట్టుకోండి. మూడు బిందువుల యొక్క తిలకమే సంపన్నస్వరూపం. ఇది పెట్టుకోవటం రావటంలేదు. పెట్టుకుంటున్నారు కానీ సంలగ్నత రూపీ చేయి కదిలిపోతుంది. మీ గురించి మీకే నవ్వు వస్తుంది కదా! లక్ష్యం శక్తిశాలిగా ఉంటే లక్షణాలు స్వతహాగా సంపూర్ణంగా అవుతాయి. శ్రమ నుండి కూడా విడిపించబడతారు. **బలహీనం అయిన కారణంగా శ్రమ ఎక్కువ చేయవలసి వస్తుంది. శక్తి స్వరూపంగా అయితే శ్రమ సమాప్తి అయిపోతుంది.** మంచిది -

సదా సఫలత యొక్క జన్మసిద్ధ అధికారాన్ని పొందిన ఆత్మలకు, సదా సంపూర్ణ పవిత్రత ద్వారా స్వయం మరియు ఇతరులకు సుఖ, శాంతి యొక్క అనుభూతి చేయించేవారికి, అనుభూతి చేసుకునే మరియు చేయించే యంత్రం ద్వారా సదా పవిత్ర భవ అనే మంత్రాన్ని జీవితంలోకి తీసుకువచ్చేవారికి, ఈవిధమైన సంపూర్ణపవిత్రత, సుఖ, శాంతుల అనుభవంలో స్థితులయ్యేవారికి, బాబా సమానమైన ఫరిస్తా స్వరూప ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## బీజరూపస్థితి మరియు అలౌకిక అనుభూతులు......27-3-82

బీజరూపీ శివబాబా బిందుస్వరూప ఆత్మలతో మాట్లాడుతున్నారు:-

ధ్వనికి అతీతంగా ఉండే బాబా, ధ్వని యొక్క ప్రపంచంలో ధ్వని ద్వారా సర్వులను ధ్వనికి అతీతంగా తీసుకువెళ్తున్నారు. బాప్‌దాదా వచ్చేదే వెంట తీసుకువెళ్ళడానికి. అయితే అందరు వెంట వెళ్ళడానికి ఎవరెడీగా ఉన్నారా లేక తయారవ్వడానికి ఇప్పుడు ఇంకా సమయం కావాలా? వెంట వెళ్ళడానికి బిందువుగా అవ్వాలి. మరియు బిందువుగా అవ్వడానికి అన్ని రకాలుగా ఉన్న విస్తారాన్ని అంటే అనేక శాఖల యొక్క వృక్షాన్ని బీజంలో ఇమడ్చాలి. బీజరూపస్థితి అంటే బిందువులో అన్నింటిని ఇమడ్చాలి. లౌకికంలో కూడా పెద్ద లెక్క చేస్తున్నప్పుడు మొత్తం సమాప్తి చేసి చివర్లో ఏమంటారు? శివా! అని ఉంటూ సున్న పెడతారు, అదేవిధంగా సృష్టిచక్రం లేదా కల్పవృక్షంలో ఆది నుండి అంతిమం వరకు ఎన్ని రకాలైన కర్మలఖాతాల యొక్క లెక్కలలోకి వచ్చారు? మీ యొక్క లెక్కలఖాతాల యొక్క శాఖలు లేదా విస్తారం యొక్క వృక్షం గురించి తెలుసు కదా?


Created by Universal Document Converter